

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండగ

### కామెడీ క్లబ్ కథలు

మల్లాది వెంకటకృష్ణమూర్తి

**స్కూలు** నుంచి వచ్చిన బుడుగు, తండ్రికి ప్రోగ్రెస్ రిపోర్ట్ చూపించాడు. అందులో అన్నీ 20, 30 లే ఉన్నాయి. సరిగ్గా చదవడం లేదని తండ్రి కోప్పడితే బుడుగు చెప్పాడు.

" మా క్లాసులో అందరికీ ఇలాగే వచ్చాయి డాడీ.."

"అబద్ధాలాడక.. మన సందు చివర ఉండే గుజరాతీ అబ్బాయి మాటేమిటీ? వాడికి అన్నీ 90 లే వచ్చాయి."

"వాడి సంగతి వేరులే డాడీ.."

"ఏమిటి వేరు?" నిగ్గ తీశాడు తండ్రి.

"వాడి పేరెంట్స్ చాలా ఇంటిలిజెంట్స్" జవాబు చెప్పాడు సురేష్.

.

## చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

**ఆఫీసులో** స్టెనో ఉద్యోగానికి అప్లై చేసిన అమ్మాయిని ఇంటర్వ్యూలో ఆఫీసర్.

"నువ్వు ఇంతకు ముందు పనిచేస్తున్న ఆఫీసులో రాజీనామా చేయడానికి కారణం?" అనడిగాడు.

"తెగులు"

"ఏం తెగులు?"

"రిమ్మ తెగులు"

"అంటే?"

"మా ఆఫీసరుకు అది చాలా ఎక్కువ లెండి. అది కూడా నా మీద"

**పెళ్ళనేది** పెద్ద చిక్కు సమస్య. పెళ్ళాడితే మెడకు ఉరిచుట్టుకున్నట్టే అంటూ అనర్గళంగా ఉపన్యసిస్తున్నాడు ఓ యువకుడు. అందరూ ఆనందించారు. ఉపన్యాసం తర్వాత పార్టీలో "మీరు ఇంత అనుభవ పూర్వకంగా పెళ్ళిని గురించి ఎలా చెప్పారండీ? మీకు పెళ్ళికాలేదుకదా" అంది ఓ యువతి.

"అబ్బే నాకవలేదు. కానీ మా నాన్న కయింది కదాండి."

**ఓ ఆరేళ్ళ** కమల్ తల్లి దగ్గిర కూర్చుని ఫొటో ఆల్బమ్ చూస్తున్నాడు. మీసాలు, క్రాఫ్ వున్న ఓ అందమైన యువకుడి ఫోటో చూసి "ఎవరమ్మా ఇతను? " అనడిగాడు తల్లిని. ఆమె "మీ నాన్నగారు బాబూ" అంది.

కమల్ వెంటనే "అయితే ఇప్పుడు మనతో వుంటున్న బట్టతలాయన ఎవరమ్మా?" అనడిగాడు అయోమయంగా.

**సుశీలకి** తన భర్త పెద్ద ఆస్తిపరుడనే అహం ఎక్కువ. పాత స్నేహితుళ్ళనందరినీ ఇంటికి పిలిచి తన దర్జా దర్పం ప్రదర్శించటం హాబీ. ఓసారి తన స్నేహితురాలికి పిల్లల గౌను చూపిస్తూ "ఇది 200 రూపాయల 60 పైసలట తెలుసా?" అంది.

"60 పైసలెందుకో అర్ధమవుతోంది గానీ ఆ 200 రూపాయలెందుకో తెలీటంలా" అందా స్నేహితురాలు.

**ఓ కమలామణి** మహిళా సమావేశానికి వెళ్ళివచ్చి అక్కడి కబుర్లని భర్తతో చెప్పడం ప్రారంభించింది. అలా చెప్పింది చెప్పకుండా చెప్పుకొస్తూ మధ్యలో ఆగి "ఏవండి బోర్ కొడుతోందా?" అనడిగింది. అందుకా భర్త "అబ్బే అదేంలేదు. నేను వినడం లేదులే! మిగతా విశేషాలు కూడా త్వరగా చెప్పు" అన్నాడు తన పని తాను చేస్తూనే.

**పెళ్ళైయిన** కొడుక్కి తండ్రిచ్చే సలహా. "పెళ్ళికాకముందు కళ్ళు బాగా తెరచి మరీ పరిశీలించమనీ, ఒళ్ళు దగ్గిరపెట్టుకుని మరీ ప్రవర్తించమనీ, బుర్రతో బాగా ఆలోచించి మరీ ఏదైనా చేయమనీ అన్నాను కదా! సరే ఇప్పుడు పెళ్ళయిందిగా. ఆ పాత సలహాలకు పూర్తి విరుద్ధంగా మసలుకో అలాగైతేనే సుఖపడగలవు."

**రామారావు** ఓ రెండు వారాలు సరదాగా ఊళ్ళు తిరిగొచ్చి మేనేజర్ దగ్గరికెళ్ళి "నాకింకో వారం రోజులు సెలవు కావాలిసార్ పెళ్ళి చేసుకుంటున్నాను" అన్నాడు.
బాస్ "అదేమిటయ్యా రెండు వారాలు సెలవు తీసుకున్నావుకదా. అప్పుడే పెళ్ళికూడా చేసుకోస్తే పోయేదికదా" అన్నాడు.
అందుకు రామారావు "సెలవుల సరదా అంతా పాడుచేసుకోవడం నా కిష్టంలేదు సార్."

**"మా చెల్లెలి** ముఖం మరీ కోతి మొహంలా వుంటుందన్నావట నిజమేనా?"
"అవును. అన్నాను. ఏం చేస్తావేం మహా అడుగుతున్నావు"
"నేను చేసేదేమిటి? మా కోతి నింతగా అవమానించి సుఖంగా వున్న వాళ్ళింతవరకూ లేరులే. నీకు తెలీదేమోనని చెప్తున్నానంతే"

**ఓ సంగీత కుమారి** సంగీత పాఠాలు నేర్చుకుంటోంది. ఓ రోజు పాఠం అయిపోయాక పంతులుగారిని "అసలు నా స్వరం ఎప్పటికైనా ఉపయోగిస్తుందంటారా?" అనడిగింది.
అందుకా సంగీతం పంతులుగారు "ఫరవాలేదు ఏదైనా అగ్నిప్రమాదం వంటివి సంభవించినప్పుడు తప్పక పనికి వస్తుందిలే" అంటూ భరోసా ఇచ్చాడు.

**మధ్యాహ్నం పూట మగువలంతా** ఓ చోట చేరి తమ తమ భర్తల గురించి చర్చిస్తున్నారు.
"ఎంత చిన్న పనికయినా సరే మా ఆయన నన్ను పిలుస్తారు ఆయనకేం తోచదు" అందొకామె.
"ఇంకా నయంకాదూ. మా ఆయనకి చొక్కా కుట్టుకోడానికి సూదిలో దారం నేనే ఎక్కించి ఇవ్వాలి" అంది మరో భామ.
"సరేలే. మా ఆయనయితే మజ్జిగలో తోడు ఎంత వెయ్యమంటావే?" అంటూ గావుకేక పెడతారు.

**"నిన్న నాటకం** జరుగుతోంటే రెండో రంగం చూడకుండానే వెళ్ళిపోయావేం?"

"రెండవ రంగం రెండు సంవత్సరాల తర్వాత జరగబోతోందన్నారుకదా! అప్పటిదాకా ఆగలేక."

**"ఏంటోయ్,** మా ఆవిడకి ఏదో సైగ చేస్తున్నావు?"

"అలాగా! నేను అక్కడ వున్న మా ఫ్రెండుకి సైగ చేస్తున్నానే. సరేగానీ మీ ఆవిడ ఎక్కడ వుందో కాస్త చూపిద్దురూ"

**"నీ బాయ్** ఫ్రెండ్ ప్రకాష్‌తో షికారుకెళ్ళినప్పుడు నీవు కళ్ళజోడు పెట్టుకోవెందుకని?" అడిగింది రాణి.

"నేను కళ్ళజోడు లేనప్పుడే ప్రకాష్‌కి అందంగా కనపడతాను. అలాగే నా మామూలు కళ్ళకి అతను కూడా ఎంతో అందంగా కనిపిస్తాడు"

**ఓ రెడీమేడ్** షాపులోకి భారీకాయాన్ని ఈడ్చుకుంటూ ప్రవేశించాడో ఆసామి.

"మీ షాపులో నా సైజుకు సరిపడా ఏమున్నాయి?"

"ఉన్నాయండీ - చేతిరుమాళ్ళు మాత్రం" అన్నాడు సేల్స్‌మన్.

**ఒక పెద్ద** హోటల్‌లో ప్రతి గదిలోనూ ఇలా వ్రాయించారు.

"దయచేసి మంచం మీద పడుకుని మాత్రం సిగరెట్ కాల్చకండి. ఒకవేళ నేల మీద మిగిలే బూడిద మీదే అయితే మేమేం చేయలేం."

**"నేనెందుకు బతకాలి"** అనే కవిత రాసి పంపిన రచయితకి ఎడిటర్ గారిచ్చిన సమాధానం.

"మీరు బతకాలి. కనీసం కవిత్వమంటే ఏమిటో, ఎలా రాయాలో తెలుసు కొనేందుకైనా"

**ఆ రోజు** ఎలాగైనా సరే చేపలు పట్టుకొస్తానని చెప్పి గాలం తీసుకు బయలుదేరిన మీనుబాబుకి ఒక్క చేపా దొరకలేదు. చివరికి విసిగిపోయిన మీనుబాబు చేపల మార్కెట్టుకి వెళ్ళి ఓ కొట్టువాడికి దూరంగా నిలబడి "అయిదు పెద్ద చేపల్ని ఇలా విసరండి. వాటి ఖరీదు ఇచ్చేస్తాను" అన్నాడు.

"చేపల్ని విసరడం ఎందుకూ?"

"చేపల్ని నేనే పట్టుకున్నాను అని నా భార్యతో అబద్ధం చెప్పటం నా కిష్టంలేదు" అన్నాడు మీనుబాబు.

**భర్త:** నేను చేసే నకిలీ మందుల వ్యాపారం గురించి ఎవరికీ చెప్పకుండా మనసులో దాచుకుంటావుగా.

**భార్య:** ఆఁ ఈ విషయం ఎవరికీ చెప్పకుండా మనసులో దాచుకోమని మా అమ్మకి మాత్రం చెబుతాను.

**భర్త:** అయితే ఈ వార్తని పత్రికల వారికి ప్రత్యేకంగా ఇవ్వనవసరం లేదన్నమాటే.

**ఇద్దరు** పెద్ద మనుషులు నడిరోడ్డు మీద పోట్లాట దిగి అందంగా తిట్టుకుంటున్నారు. వారిలో ఒకాయన కనుగుడ్లు మిటకరించి చూస్తూ

"నిన్ను.. నిన్ను నమలకుండా మింగేయాలనిపిస్తోంది" అన్నాడు.

"అసలు నీకు పళ్ళు వుంటేగా నన్ను నమిలేందుకు" అని ఎత్తి పొడిచాడు రెండో పెద్ద మనిషి.

COMMENTS